క్లుప్తంగా

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 11, వంకాయ 55, బెండ 28, పచ్చిమిర్చి 35, కాకర 20, బీర 18, క్యాబేజీ 15, ఫ్రెంచిబీన్స్ 60, క్యారెట్ 33, దొండ 18–23, చిక్కుడు 65, గోకర 23, బీట్‌రూట్ 20, క్యాప్సికం 45, ఆలు 21, దోస 15, సొర 13, పొట్ల 13, ఉల్లిగడ్డ 28, చామగడ్డ 35. సోమవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

భారతభాగ్య సమృద్ధి యజ్ఞాన్ని విజయవంతం చేయాలి

చంచల్‌గూడ: ఆసిఫ్‌నగర్ సీతారాంబాగ్ రామ మందిరంలో వచ్చే నెల 15 నుంచి 45 రోజులు పాటు నిర్వహించనున్న భారతభాగ్య సమృద్ధి యజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయాలని లోపముద్ర చారిటబుల్ ట్రస్ట్, లతా మా ఫౌండేషన్ నిర్వాహకురాలు మాధవీలత కొంపెల్ల అన్నారు. ఆదివారం కుర్మగూడ డివిజన్‌లో ఇంటింటికీ వెళ్లి భారతభాగ్య సమృద్ధి యజ్ఞం విశిష్టతను, ప్రత్యేకను స్థానికులకు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు బండ వెంకట్‌రెడ్డి, యాకుత్‌పురా అసెంబ్లీ ఎస్సీ మోర్చా కన్వీనర్ మోహన్‌కృష్ణ, నాయకులు దశరథ లక్ష్మి, సనీష్ పాల్గొన్నారు.

భారతీయ సాంప్రదాయ నృత్యాలు ప్రపంచ ప్రసిద్ధి



సంస్థ ప్రతినిధులతో కలిసి కళాకారిణులను సత్కరించిన వైఎస్‌ఆర్ మూర్తి

సైదాబాద్: చక్కటి భావవ్యక్తీకరతో పామరులకు సైతం సులువుగా అర్థమయ్యేలా ప్రదర్శించే భారతీయ సాంప్రదాయ నృత్యాలు ప్రపంచ ప్రసిద్ధి గాంచాయని వైఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్‌ఆర్ మూర్తి అన్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని వేంకటేశ్వర ఆలయంలోని భక్తసమాజం ప్రాంగణంలో ప్రఖ్యాత కళాకారిణులు కూచిపూడి నృత్య వైభవాన్ని ప్రదర్శించారు. అనంతరం కళాకారిణులు శ్రావ్యమృదుల, సంతోషిణి, తేజస్విని, డాక్టర్ ఝాన్సీరామ్ లహరి, డాక్టర్ మనస్విత లకు నాట్యజ్యోతి బిరుదులను ప్రదానం చేశారు. ఓరుగంటి శ్రీరామచంద్రమూర్తి, భానుప్రసాద్, సత్యప్రకాష్, శేషగిరిరావు, వేదుల కనకదుర్గ, కామేశ్వరి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



పాపిరెడ్డి

నాగోలు: ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి కనిపించకుండాపోయిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. మాన్సూరాబాద్, ప్రెస్ కాలనీ చెందిన పాశం పాపిరెడ్డి(63) ఈ నెల 19 న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ప్రజయోజనం లేక పోవడంతో అతని భార్య కృష్ణవేణి ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోసారి ఆశీర్వదించండి

విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి

బడంగ్‌పేట్: అభివృద్ధే ఎజెండాగా నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న తనను ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని విద్యాశాఖమంత్రి సబితారెడ్డి కోరారు. కార్పొరేషన్ పరిధిలోని 11,12,14,10,15,16, 20 డివిజన్లలో సుమారు రూ.12.8 కోట్లతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.2 కోట్ల హెచ్‌ఎండీఏ నిధులతో చేపట్టిన బాలాపూర్‌లోని పెద్ద చెరువు సుందరీకరణ పనులను ప్రారంభించి కాసేపు లేక్ అందాలను ఆస్వాదించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కార్పొరేషన్‌కు ఇచ్చిన రూ.50 కోట్ల నిధుల నుంచి మొదటి విడతగా రూ.12.8 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కనీస సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభివాణీదేవి, ఎగ్గె మల్లేషం, మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కమిషనర్ సుమన్‌రావు పాల్గొన్నారు.

మహాగణపతిం మనసా స్మరామి!

గణనాథుడికి ఘనంగా పూజలు • కనుల పండువగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

కాలనీలు, బస్తీలు గణేశ్ నామస్మరణతో మార్మోగుతున్నాయి.. ఎల్బీనగర్/మలక్‌పేట నియోజకవర్గాల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. వేడుకల్లో 7వ రోజైన ఆదివారం మండపాల వద్ద పార్వతీ తనయుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల వద్ద ఏర్పాటు చేస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మండపాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కొన్ని మండపాల్లోని వినాయక విగ్రహాలను సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్, ఇతర ప్రాంతాల్లోని కొలనుల వద్దకు తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, అధికారులు మండపాలను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు.

– ఎల్బీనగర్/మలక్‌పేట జోన్ల బృందం



వినాయక నిమజ్జనం సందర్భంగా సాయినగర్ కాలనీ చాణక్యపురి రోడ్డులోని తులిప్ రెసిడెన్సీలో ఉట్టి కొడుతున్న చిన్నారులు, మహిళలు



తిరుమలనగర్‌లో గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కుంట్లూర్‌లో..



భాగ్యలత అరుణోదయనగర్ రోడ్ నం.3లో..



గాయత్రి హిల్స్ పసుమాములలో..



వెస్ట్ ప్రశాంత్‌నగర్‌లో... మలక్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి



మలక్‌పేటలో.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చేకోలేకర్ శ్రీనివాస్



మూసారంబాగ్‌లో..కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి



సిరినగర్ కాలనీలో.. బీఆర్‌ఎస్ నాయకుడు అరవింద్ శర్మ తదితరులు



పసుమాములలో అన్నదానం



సెంట్రల్ బ్యాంక్ కాలనీలో...



కుర్మగూడలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువకులు



ఉప్పరిగూడలో...



మాదన్నపేటలో ...



ఓంనగర్ చమన్‌లో...



మన్సూరాబాద్ హిమపురికాలనీలో... ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు



నందనవనం కాలనీ మండపంలో ... కార్పొరేటర్ సుజాతానాయక్ దంపతులకు సత్కారం



డీసీపీ రూపేష్‌ను ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న నాయకులు



వెంకటాద్రినగర్ మండపంలో.. ఫణిగౌడ్, కార్తీక్ గుప్తా



సైదాబాద్‌లో.. మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి



వనస్థలిపురంలో.. డీసీపీ సాయిశ్రీ, సీఐ జలేంధర్‌రెడ్డి



హరిహరపురంలో.. సందడి సందీప్‌రెడ్డి తదితరులు



వైదేహినగర్‌లో పూజలు చేస్తున్న లచ్చిరెడ్డి



ఏకదంత యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



గణేశ్ మండపంలో కాంగ్రెస్‌నేత మల్‌రెడ్డి రాంరెడ్డి

సమస్యలన్నీ దశల వారీగా పరిష్కరిస్తా: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

చంపాపేట: నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నెలకున్న ప్రధాన సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో దశల వారీగా పరిష్కరించి ఇతర నియోజకవర్గాలకు ఆదర్శవంతంగా ఎల్బీనగర్‌ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మార్నింగ్ వాకింగ్‌లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధిలోని పద్మానగర్, ఉదయ్ నగర్, ఎంఆర్‌ఆర్, సూర్యోదయ కాలనీలో ప్రారంభించి వరదనీటి కాలువ పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సూర్యోదయ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ...కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతున్న సమయంలో తాగునీటి పైపులైన్లు, భూగర్భ డ్రైనేజీ, కాలనీ అంతర్గత రహదారుల విషయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతాయని కాలనీ వాసులు సంయమనం పాటిస్తూ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. వరదనీటి కాలువ పనులు పూర్తైన వెంటనే ఆయా కాలనీలలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, భూగర్భ డ్రైనేజీ, రహదారుల మరమ్మతులను చేపడతామని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నల్లా రఘుమారెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, సుంకోజు కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, తిరుమలేష్, అంజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, ఉమామహేష్, జగదీష్‌గౌడ్, చందు, కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు నర్సింహ్మా, అనంతరెడ్డి, రమాదేవి, గోకుల సరోజ పాల్గొన్నారు.

'భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న మల్లెపాక యాదగిరి

నాగోలు: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్‌బీనగర్ నియోజక వర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులంతా కలిసి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించేందుకు కృషి చేయాలని బీఆర్ ఎస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లెపాక యాదగిరి, సీనియర్ నాయకుడు తూర్పాటి చిరంజీవి పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్‌బీనగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగంలో ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ వారు మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అడాల రమేష్, కొంగర మహేష్, గంగం శివశంకర్, బాలాజీ గైక్వాడ్, ఏర్పుల గాలయ్య, జోగు కృష్ణ, నవీన్, గణపురం కృష్ణ, బాల సుందరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్షను విజయవంతం చేయాలి

మలక్‌పేట: తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చేపట్టనున్న ' ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్ష' ను విజయవంతం చేయాలని మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు పూరె లక్ష్మణ్ పిలుపు నిచ్చారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యులను ఆదుకొనేందుకు ప్రభుత్వం వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఇందిర పార్కు వద్ద ఈనెల 30న సాధన దీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు నిర్వహించే ఈ దీక్షలో గ్రామాలు, పట్టణాల నుంచి వేలాదిగా తరలివచ్చి దీక్షకు సంఘీభావం తెలపాలని వారు విజ్ఞప్తి చేశారు.

సకాలంలో ఊరేగింపును నిర్వహిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సహదేవ్‌యాదవ్

చంచల్‌గూడ: వినాయక ఊరేగింపును ఈనెల 28న సకాలంలో నిర్వహించి వినాయక్‌సాగర్‌లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలని శ్రద్ధాబాద్ గణేష్ ఉత్సవ సమితి నాయకుడు, మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం కుర్మగూడలో జరిగిన శ్రద్ధాబాద్ ప్రాంత గణేష్ మండప నిర్వాహకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. నిమజ్జన ఉత్సవానికి అవసరమయ్యే వాహనాలను 27వ తేదీన ఉత్సవ సమితి సమకూరుస్తుందని చెప్పారు. భారీ వాహనాల కోసం మండపాల నిర్వాహకులు హైవేల వెంబడి తిరుగుతూ ప్రమాదాలకు గురికావద్దన్నారు. నిమజ్జనానికి బయలుదేరే వినాయక విగ్రహాలను ప్రజలందరూ తిలకించే విధంగా ఊరేగింపులను సకాలంలో ప్రారంభించాలన్నారు. సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్‌జీ, భాగ్యనగర్, శ్రద్ధాబాద్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కరోడిమల్, భవంత్‌రావు, జగన్నాథం, బర్ల శ్రవణ్‌కుమార్, డాక్టర్ కృష్ణారెడ్డి, వీరేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది



ఉత్తమ ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి

హస్తినాపురం: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని , భావిభారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉంటుందని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హస్తినాపురం డివిజన్‌లోని వంగ శంకరమ్మ గార్డెన్స్‌లో రంగారెడ్డి జిల్లా గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏవీఎన్ రెడ్డిలతో కలిసి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, పాపిరెడ్డి, ఎస్‌ఎన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, భరత్‌కుమార్, మీనేందర్‌రావు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

29న సామూహిక రాహుకేతు పూజలు



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

హస్తినాపురం: శ్రీరాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో వేదపండితుడు నవీన్‌శర్మ పర్యవేక్షణలో కొంగరకలాన్‌లోని పీఎస్‌ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 29న సామూహిక మహాకాల సర్ప రాహుకేతు సహిత సర్వశాంతి పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హస్తినాపురం డివిజన్‌లోని భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ ఆర్.బాల్‌రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు సర్వశాంతి పూజల ఆహ్వాన పత్రికను వారు ఆవిష్కరించారు. పూజల్లో పలువురు పీఠాధిపతులు వేదపండితులు పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమంలో బి.మోహన్ రెడ్డి, కొల్లు నర్సింహారెడ్డి, జక్క దామోదర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి



ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, చిమ్మపూడి ఫౌండేషన్ సభ్యులు

నాగోలు: నాటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి నేటి విద్యార్థులు, యువత తెలుసుకోవాలని చిమ్మపూడి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చైర్మన్ చిమ్మపూడి శ్రీరామమూర్తి అన్నారు. ఆదివారం చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యూ నాగోల్ సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనంలో ఆదివారం ఉపన్యాస పోటీలు నిర్వహించారు. 'నాకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడు' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ప్రసంగించారు. న్యాయనిర్ణేతలుగా చౌదూరి నరసింహారావు, గడ్డం శ్యామల వ్యవహరించారు. ఈ సందర్భంగా బాపూజీతో సాన్నిహిత్యం గల స్వాతంత్ర్య సమరయోధుడు అప్పారావును సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు కొమ్మరాజు జ్ఞాన కుమార్, కోశాధికారి అరుణ్ కుమార్, మురళీకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, మూర్తి, యశ్వంత్ రావు, పరశురామ్, సంజీ రాణి పాల్గొన్నారు.

మినీట్యాంక్‌బండ్‌పై నిమజ్జన సందడి



సరూర్‌నగర్ చెరువు వద్ద నిమజ్జనం



చైతన్యపురి: సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్‌పై గణపతి విగ్రహాల నిమజ్జనం సందడిగా సాగుతోంది. దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, మలక్‌పేట, సైదాబాద్, ఎల్‌బీనగర్ ప్రాంతాల నుంచి విగ్రహాలను నిమజ్జనం కోసం తీసుకొస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చి నిమజ్జన దృశ్యాలను తిలకించారు. శనివారం వరకు సుమారు 650 విగ్రహాలను నిమజ్జనం చేయగా, ఆదివారం మరో 500 విగ్రహాలు గంగ ఒడికి చేరాయని అధికారులు తెలిపారు.